ఆంధ్రపత్రికా వారపత్రిక
ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది | తప్పక చదవండి

ఉదయం ౫౫

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

వీరోదాత
శనివారం
28—12—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 263
పుటలు : 4
వెల : 25 పైసలు

32/213

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు,17

ప్రతి ఉత్పత్తిదారుల రక్షణకు ప్రభుత్వ విధానాల మార్పు: గుంటూరు సభ విజ్ఞప్తి

"బ్లాకులో టిక్కెట్లు కొని డబ్బు సినిమాలకి తగలెయ్యకండి. ఈ సారి స్వామిని నేరుగా దర్శించుకుందాం, కనీసం పుణ్యమన్నా దక్కుతుంది!"

(ఆంధ్రపత్రిక విలేఖరి)

గుంటూరు, డిశంబరు 27 : ఆంధ్ర ప్రదేశ్ ప్రతి ఉత్పత్తిదారుల మహాసభల ప్రతినిధుల సమావేశం నేటి ఉదయం ఇచ్చట ఉత్సాహాలు ఆవరణలో ప్రారంభమయింది. సభకు శ్రీ వై. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఆయన తమ అధ్యక్షోపన్యాసంలో ప్రతి కార్పొరేషన్, జవుళి విషయముల కమిషనర్, రిజర్వు బ్యాంకు అనుసరిస్తున్న విధానాలలో తీవ్రమయిన మార్పులు రావాలని కోరారు. ప్రతి కొనుగోలు విషయంలో మిల్లులపై నిర్బంధాలు పరవతి స్థంభన విధానము ప్రతి కార్పొరేషన్‌కి నిధుల కొరత ప్రతి వాణిజ్యంలో సంక్షోభానికి దారి తీసాయన్నారు. రాజకీయ విజేధములు ఎన్ని ఉన్నా కార్మికుల పరిస్థితి బాగుగా పోరాడవలసిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ పాదిరి అప్పారావు తమ స్వాగతోపన్యాసంలో క్రిందటి సంవత్సరం స్థిరంగా 500రు.ల చొప్పున అమ్మిన ధర ఈ సంవత్సరం రు320 కి పడిపోయిందన్నారు. కూలి ఖర్చు, ఎరువులు, పురుగుమందు, ధరలు పెరుగుదల వల్ల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయని ప్రస్తుతం రైతులను ఈ దుస్థితి నుంచి రక్షించుటకు ప్రభుత్వం ప్రతి వాణిజ్యాన్ని స్వాధీనపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘువాహరెడ్డి ప్రసంగిస్తూ కేవలం అహ్మదాబాదులోనే జవుళి మిల్లులు గత సంవత్సరం 52 కోట్లు రూపాయల లాభం సంపాదించాయని, నేడు వారు ఆర్థిక మాంద్యం గురించి హడావుడి చేస్తున్నారని, ఉత్పత్తి తగ్గించాలని కోరుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని, పరిష్కారమార్గాలు ప్రతి రైతులు సూచించాలని ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఇతర దేశాల నుంచి ప్రతి దిగుమతులను నిలుపుదల చేయాలని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ దర్బారిసింగ్ ప్రతి ధరలకు కమిషన్ రైతు వాటాను వేయకముందే ధరలు నిర్ణయించాలని కోరారు. అఖిలభారత ప్రతి ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్‌పాటిల్ ముఖ్యమంత్రికి అఖిలభారత ప్రతి మహాసభ నిర్ణయాలని సమర్పించారు. దాదాపు 400 మంది ప్రతినిధులు రాష్ట్రం నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి హాజరయినారు.

వచ్చే ఐదేళ్లలో సంవత్సరానికి 6000 కోట్ల రూపాయల ఎగుమతుల సాధనకు చర్యలు

న్యూఢిల్లీ, డిశంబరు 27 : ఇంతవరకు ప్రభుత్వ రక్షణ, విహారం పొందుతున్న ఎగుమతి సరుకుల సంస్థలు ఇకపై స్వయం సమృద్ధి సాధించుకొని, వాటికి అవసరమైన దిగుమతులకు కావలసిన విదేశీమారకాన్ని స్వయంగా ఆర్జించుకొనవలసి ఉంటుంది.

కేంద్ర వాణిజ్య సలహా మండలి వార్షిక సమావేశంలో పాల్గొన్న సభ్యులకు విన్న కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ పాయ్, వాణిజ్య మంత్రి శ్రీ చటోపాధ్యాయ పై అంశాలను, మరికొన్ని తీవ్రమైన విధాన మార్పులను తెలియజేశారు.

ఎగుమతులను చేస్తున్న సంస్థలు ఇకపై తమకు అవసరమైన ముడి సరుకులు, పెట్టుబడి రుకులకు కావలసిన విదేశీమారకాన్ని తామే ఆర్జించుకొనటమే కాక, దేశ అవసరాలకు కూడా ఎక్కువ విదేశీమారకాన్ని ఆర్జించవలసి ఉంటుందని శ్రీ పాయ్ పేర్కొన్నారు.

ప్రభుత్వ విధానాలలోని మార్పులను గురించి కేంద్ర మంత్రులు ఇద్దరూ వివరించకపోయినప్పటికి రాగల అయిదు సంవత్సరాలలో మనదేశపు ఎగుమతులను 100 శాతం ఎక్కువ చేయడానికి వీలుగా వాణిజ్య పారిశ్రామిక రంగాలకు ప్రోత్సాహం లభించగలదని వారు తెలియజేశారని తెలుస్తున్నది. అంటే ప్రస్తుత ధరల ప్రకారం వచ్చే 5 సంవత్సరాలకు మనదేశపు ఎగుమతుల విలువ సంవత్సరానికి 6000 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు.

ప్రభుత్వ విధానాలలో మార్పులు తాము ఊహించిన దానికి అణుగుణంగానే ఉన్నట్లు సమావేశంలో ప్రసంగించిన వాణిజ్య ప్రతినిధులు అన్నారు.

ఎగుమతులకు కేటాయించే పక్షంలో పారిశ్రామిక సంస్థలు తమ పరిమితికి మించిన ఉత్పత్తులను సాధించినా లాభం అభ్యంతర పెట్టబోమని శ్రీ పాయ్ అన్నారు.

చక్కెర, బొగ్గు ఎగుమతులను బాగా ఎక్కువ చేయటానికి చర్యలు తీసుకోవలసి వస్తున్నట్లు కేంద్ర మంత్రులు ఇద్దరు తమ ప్రసంగాలలో సూచనగా తెలియజేశారు.

—:o:—

వరద నిరోధం. దుర్భిక్ష నివారణకు ఇచ్చే నిధులపై ఇకపై కేంద్రం పెత్తనం

మద్రాసు, డిసెంబరు 27 : దుర్భిక్ష నివారణకు, వరద నిరోధక, సహాయక చర్యలకు గాను రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదలచేసే నిధుల వినియోగం విషయంలో కేంద్రం "పెత్తనం" వహిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

గతంలో ఇలాంటి పనులకు కేటాయించిన నిధులలో "దుర్వినియోగం చాలా జరిగినట్లు" తేలినందున కేంద్రం ఈ నిర్ణయానికి రావలసి వచ్చిందని కూడా ఆయన ఒక ప్రధానమైన విధాన ప్రకటనచేస్తూ చెప్పారు.

కేంద్రం అలా పెత్తనం చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తాయా అని ప్రశ్నించగా వాటి అంగీకారం ప్రసక్తి లేదని శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానం చెప్పారు.

రెండు సంవత్సరాల క్రితం సహాయక చర్యల నిమిత్తం సుమారు రు 250 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. "దరిమిలా ఆ ఖర్చును పరిశీలించగా, నాలుగు కాలాలపాటు నిలిచే పనులే జరుగలేదనీ, డబ్బు వృధాలయిందనే తేలింది" అని ఆయన వివరించారు.

గతంలో కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని అనడంలో తమిళనాడు ప్రభుత్వం మీద తాము ఎలాంటి ఆరోపణ చేయడం లేదని, అప్పటి పరిస్థితిని దృష్టాంతంగా చిత్రించడమే తమ అభిమతమని శ్రీయుత బ్రహ్మణ్యంమరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గతంలో కలిగిన ఈ అనుభవం ప్రతి పనికగానే ఆరవ ఆర్థిక వివారణ సంఘం ఈ విషయాన్ని పరిశీలించి, ప్రయోజనకరమైన పనులు జరగాలని, డబ్బు వృధా కాకుండాచూడాలని సిఫార్సులు చేసిందని ఆయన వివరించారు.

సహాయక కార్యక్రమాలకు కేటాయించిన నిధులను భవిష్యత్తులో ప్రణాళిక కేటాయింపుల క్రింద సర్దుబాటు చేయరాదన్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సూచనను సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకు రాగా, ఆరవ ఆర్థిక వివారణ సంఘం సిఫార్సు చేసిన "సంచికట్టు" పథకంలో ఇదొక అంశమనీ, జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో దీనిని అన్ని రాష్ట్రాలు ఆమోదించాయనీ, ఆర్థిక వివారణ సంఘం అన్ని విషయాలు పరిశీలించే ఈ సిఫార్సు చేసిందని ఆయన అన్నారు.

"ఆ సంఘం సిఫార్సులలో, కేంద్రం నుంచి రాష్ట్రాలకు లభించవలసిన వనరులకు సంబంధించిన అంశాలను ఆమోదిస్తామని చెప్పి, పథకం క్రింద సంక్రమించేదాన్ని తలను ఆమోదించకూడదని చెప్పే వీలులేదు" అని ఆయన వివరించారు.

—:o:—

అహ్మదాబాద్, డిశంబరు 27 : భావనగర్, కచ్ఛ్, బనస్కాంత్ జిల్లాలలో మరి 422 గ్రామాలు దుర్భిక్షానికి గురి అయినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.

పొగాకు పరిశ్రమలో సంక్షోభం: రాజేశ్వరరావు ప్రకటన

విజయవాడ, డిశంబరు 27 : ఆంధ్ర ప్రదేశ్‌లో వర్జీనియా పొగాకు వ్యాపారం తీవ్రమైన సంక్షోభంలో పడిందని, ఎగుమతులు లేక పది వేల టన్నుల నిల్వలు పేరుకుపోయి ఉన్నవని, ఏటి విషయమై కేంద్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిలో ఉండటం గర్హనీయమని పీపీఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నిన్న ఒక ప్రకటనలో విమర్శించారు.

పొగాకు వ్యాపారంలో సంక్షోభం వల్ల 50 వేలమంది పొగాకు రైతు కుటుంబాలవారు, లక్షమంది స్త్రీ కూలీలు, పదివేలమంది ఉద్యోగులు, పందలాది వర్తకులు తీవ్రమైన కష్టనష్టాలకు గురి అవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మన పొగాకు కొనడానికి సిద్ధపడే విదేశీ దేశాలతో వెంటనే చర్చలు జరపాలని రాష్ట్రప్రభుత్వము, ముఖ్యమంత్రి ఈ సమస్య పరిష్కారానికి కేంద్రంపై పత్తిడి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పొగాకు రైతులు, కార్మికులు తమ కోర్కెల సాధనకు ఉద్యమాన్ని ప్రారంభించాలని, తమ పార్టి పూర్తిగా బలపరుస్తుందని శ్రీ రాజేశ్వరరావు హామీ యిచ్చారు

భూసంస్కరణలవల్ల స్త్రీలకు అన్యాయం: లక్ష్మీ రఘురామయ్య విమర్శ

గుంటూరు, డిసెంబర్ 27 : మహిళల హక్కులలో బాలభాగం ఎండమావులుగా మిగిలిపోయివున్నాయని, ఆ హక్కులను సాధించుకోవాలంటే మూడ నమ్మకాల నుంచి ఉత్పన్నమయిన ఆచారాలు, సమాజ బంధనాలను మహిళలు బద్దించుకుని, స్వేచ్ఛ పొందుముందుకు పురోగమించాలని, అంతర్జాతీయ మహిళల సంవత్సరమయిన 1975 యిందుకు తగినదిగా కనిపిస్తున్నదని, నేడిక్కడ 42వ అఖిలభారత మహిళా మహాసభలో చేసిన అధ్యక్షోపన్యాసంలో శ్రీమతి కొత్త లక్ష్మీ రఘురామయ్య పేర్కొన్నారు.

ప్రతిరంగంలోను మహిళపట్ల వివక్ష భూసాబడుతున్నదని, యిందుకు స్త్రీలు, పురుషులు, సమాజం, ప్రభుత్వం అందరూ బాధ్యులేనని అన్నారు. సంఘర్షణ నిరర్థకమని శ్రీయుత రమణ ప్రయోగించబడే ఆయుధం [illegible] తంత్రాలు, పరిసరాలకు బానిసై బతకడం మా ఎవరికీ మహిళలకు ముక్తి లేదని అమె పేర్కొన్నారు.

ఇటీవల దేశంలో సదుద్దేశంలోనే చేయబడిన కొన్ని శాసనాలు మహిళలు సుదీర్ఘ పోరాటం, అనంతరం సాధించుకున్న హక్కులను ధ్వంసం చేశాయని శ్రీమతి లక్ష్మీ రఘురామయ్య అన్నారు. కొన్ని రాష్ట్రాలలోని కమిటీలు గానం మరికొన్ని రాష్ట్రాలలోని భూసంస్కరణ బిల్లులు మహిళల వారసత్వపు హక్కును రద్దు చేస్తున్నాయని ఆమె చెప్పారు. లైంగిక వేదాలను పరిగణలోకి తీసుకుంటున్న ఈ బిల్లులు రాజ్యాంగ విరుద్ధమయినవని ఆమె అన్నారు. భార్య భర్తల ఆస్తులను కలిసికట్టుగా లెక్కకు తీసుకోవటం జరిగితే, విడాకులివ్వబడిన స్త్రీ అనాథ అయిపోయి, వీధులవెంట బిచ్చమెత్తుకోవాల్సిన స్థితి నిర్మాణమవుతుందని ఆమె తెలిపారు. కనుక వివాహిత అయిన స్త్రీని కూడా విడిగానే లెక్కగట్టి, విడిగా ఆస్తి కలిగి వుండే హక్కు ఆమెకు యివ్వాలని ఆమె కోరారు

మహిళలకు భద్రత సమకూర్చుటం ప్రభుత్వం బాధ్యత అని శ్రీమతి లక్ష్మీరఘురామయ్య అన్నారు

అధికార ఉద్యోగాలకు ఎక్కువ జీతాలున్న కొరికి మహిళకు లేదని, కుల, మత, లైంగిక విభేదాల పరిగణనలేని సాంఘిక న్యాయాన్ని మహిళలు కోరుతున్నారని ఆమె పేర్కొన్నారు.

అమూల్యమయిన మహిళా శక్తి నిర్దేశ ప్రయోజన సాధనకంగా వినియోగించాలని యితర దేశాల నుంచి పాఠాలు నేర్చుకుని మనకు అనువయిన పద్ధతిని ఎంపిక చేసుకోవాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ శతాబ్దంయిగిపోయేలోగా పరిస్థితులను మెరుగు పర్చుకుని ఎంత పిల్లల ఆనందంగా బతికేట్లు చూడాలని ఆమె కోరారు.

ప్రతి మహిళా సభ్యురాలని కర్తవ్య దీక్ష గల భార్యగా, తల్లిగా తీర్చిదిద్దడం అఖిల భారత మహిళా మహాసభ లక్ష్యమని కూడా ఆమె పేర్కొన్నారు.

42వ అఖిల భారత మహిళా మహాసభలు నేటి సాయంకాలం ఇక్కడ ప్రారంభమయినాయి

అహ్వాన సంఘ అధ్యక్షురాలు శ్రీమతి విమలాచంద్రయ్య భారతావని నుండి చారిత్రాత్మక గుంటూరు పదస్పర్శకు విచ్చేసిన మహిళా ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. రాజకీయ సాంస్కృతిక విద్యారంగములో ప్రసిద్ధి గాంచిన గుంటూరు చరిత్రలో శ్రీమతి ఉన్నవలక్ష్మీబాయమ్మవంటి మహిళ చరిత్రకు పేరుగాంచిన గుంటూరు మహిళా లోకము నేడు చేయుచున్న సేవను వివరించారు. 28 మహిళా సహకార సంఘములు పనిచేయుచున్నవని జిల్లాలో 890 రిజిస్టరు చేయబడ్డాయని అన్నారు.

ఆహ్వాన సంఘ కన్వీనరు శ్రీమతి పిడతల రామానుజం గుంటూరులో జిల్లా మహిళా సంఘం కార్యకలాపములను సమీక్ష చేస్తూ ఒక వివేదికలో 1970 సం.లో 100 మందితో ప్రారంభించిన తమ సంఘం నేడు 500 మంది సభ్యులున్నారని అన్నారు. బలహీనవర్గాలకు ఆత్మనవర వస్తువులను సంపాదించేందుకు, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను స్వయం ఉపాధికల్పనలోను, కుటుంబ నియంత్రణ అమలులోను, సాంస్కృతిక విద్యావికాసక కార్యక్రమములోను, శిశుపోషక ఆహార కార్యక్రమములోను, తాము చేయుచున్న కార్యక్రమములను వివరించారు.

అంబాసడర్ స్టాండర్డ్ కారులపై కంట్రోలు ఎత్తివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 27 : దేశంలో తయారు అవుతున్న మూడు రకాల ప్యాసింజరు కార్లలో రెండురకాలకారుల ధరలు, పంపిణీలపై చట్టబద్ధమైన కంట్రోలును వెంటనే రద్దుచేయాలని కేంద్రమంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ఈ కంట్రోలు 21 సంవత్సరాలుగా కొనసాగుతున్నది.

కలకత్తాలో తయారు అవుతున్న అంబాసడర్ కారులపైన, మద్రాసులో తయారు అవుతున్న స్టాండర్డ్ కారులపైన ఇప్పుడు కంట్రోలు రద్దు అవుతున్నది. అయితే ప్రీమియర్ ప్రెసిడెంట్ కారులకు గల గిరాకీదృష్ట్యా ఆ కారుల ధర, పంపిణీపై కంట్రోలు కొనసాగుతుంది.

పెట్రోలు, కందన తైలాల ధరలు, నిర్వహణ ఖర్చులు దాగా పెరగడంతో అంబాసడర్, స్టాండర్డ్ కారులకు గిరాకీ తగ్గిన దరిమిలా ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

భయంకర మరణ వాయు తయారీకి అమెరికా యత్నం

వాషింగ్టన్, డిశంబరు 27: ఒక్క పీల్చుతోనే అనేక లక్షల మందిని వంపే శక్తిగల మరణ వాయువును తయారు చేయాలని అమెరికా సైన్యం ప్రయత్నిస్తున్నట్లు అమెరికన్ కాంగ్రెసులో డెమొక్రాట్స్ పార్టీ సభ్యులు వెన్ ఆస్టిన్ ఆరోపించారు.

ఈ రకమైన రసాయనిక మరణ యుద్ధ పదార్థాలను తయారు చేయరాదని అమెరికా కాంగ్రెసు నిషేదం విధించినప్పటికి ఈ రకమైన వాయువును తయారు చేయటానికి ఉద్దేశించిన 58 లక్షల డాలర్లను కాంగ్రెసు మంజూరు చేయనప్పటికి అమెరికా సైన్యం ఈ వాయువుకై ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన అన్నారు,

శ్రీమతి గాంధీతో డా॥ సోరెస్ చర్చలు: భారత్ పోర్చుగీసు సంబంధాలలో కొత్త అధ్యాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 27 : భారతదేశంతో శాంతి, సమాధానాలను ఏర్పరచుకునే సంకల్పంతో నేటిఉదయం ఇక్కడకు వచ్చిన పోర్చుగీసు విదేశాంగ మంత్రి డా. మేరియోసోరెస్, గతాన్ని విస్మరించి, భారత—పోర్చుగీసు సంబంధాలలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించుకునే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో మొదటి వరుస చర్చలు జరిపారు.

ఈ నాయకులిరువురు "అత్యంత స్నేహపూర్వకమైన చర్చలు" కొనసాగిస్తున్న తరుణంలోనే రెండు ప్రభుత్వాల సీనియర్ అధికారులు, డిసెంబర్ 31వ తేదీన సంతకాలు జరుగనున్న ముసాయిదా ఒప్పందానికి తుది మెరుగులు దిద్దారు. గోవా, దయ్యూ, డామన్, దాద్రా, నాగర్‌హవేలీలపై భారతదేశం "సంపూర్ణ సార్వభౌమాధికారాన్ని" గుర్తించడానికి పోర్చుగీస్ చేసుకున్న నిర్ణయాన్ని లాంఛన ప్రాయంగా ప్రకటించేందుకు, సుమారురెండు దశాబ్దాల క్రితం విచ్ఛిన్నమైన దృఢత్వ సంబంధాలను పునరుద్ధరించుకునేందుకు ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

శ్రీమతిగాంధీవంటి "నైతిక, రాజకీయ, అంతర్జాతీయ ప్రతిపత్తి"కలవ్యక్తివిస్వయంగా పరిచయం చేసుకునే అవకాశం లభించినందుకు డా. సోరెస్ ఆనందం వ్యక్తం చేస్తూ, ఉమ్మడి సమస్యలను గూర్చి తాము చర్చలు జరిపామనీ, ఒప్పందం విషయమై నిపుణుల స్థాయి చర్చలలో సాధించిన ప్రగతిని సమీక్షించామనీ తెల్పారు.

"గతాన్ని విస్మరించి, భవిష్యత్తులోఆర్థిక రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ఫలప్రదమైన సహకారానికి ప్రాతిపదికను ఏర్పరచుకోవలసి ఉంది." అని డా. సోరెస్ శ్రీమతి గాంధీతో గంటసేపు సమావేశం జరిపిన అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

డాక్టర్ మెరియోసోరెస్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

భారత్‌తో శాంతి, సహకారం, స్నేహం పెంపొందించుకోడానికి తాను ఇక్కడకు వచ్చానని సోరెస్ పత్రికలవారితో చెప్పారు.

1955 లో ఉభయ దేశాల మధ్య సంబంధాలు తెగిపోయిన తర్వాత పోర్చుగీస్ ఉన్నత నాయకుడు మనదేశం రావడం ఇదే ప్రథమం.

ఉభయదేశాల మధ్య ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో సమ్మిళిత సంబంధాలు కలిగివుండడానికి ఎంతో కృషి చేయవలసి వున్నదని ఆయన అన్నారు.

ఢిల్లీలో తాను ఈ విషయాలపై చర్చలు జరపగలనన్నారు.

పోర్చుగీస్ అధ్యక్షుడు, ప్రధానమంత్రి వ్రాసిన ఉత్తరాలను తాను తీసుకువచ్చానన్నారు.

రాయబారులను విస్తృతం నియమించుకుంటారు అని విలేఖరులు ప్రశ్నించగా దవుత్య సంబంధాలు ఏర్పడిన వెంటనే తను రాయబారిని పంపుతామని ఆయన సమాధానం చెప్పారు.

సోరెస్‌కు విమానాశ్రయంలో భారత విదేశాంగశాఖ ఉపమంత్రి బిపిన్‌పాల్‌దాస్, విదేశాంగశాఖ కార్యదర్శి కేవల్‌సింగ్‌లు స్వాగతం చెప్పారు.

యు.పిలో ఆహారధాన్యాలకుంభకోణం: అన్నిపత్రాలు ప్రతిపక్షాలకు చూపడానికి ప్రభుత్వ సమ్మతి

లక్నో, డిసెంబరు 27 : రాష్ట్రంలో బజ్రా, బియ్యం, ధాన్యం, కుంభకోణాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమకు చూపించాలన్న ప్రతిపక్షాల కోర్కెను విధానసభలో ప్రభుత్వం అంగీకరించింది.

కుంభకోణాల విషయమై వాస్తవాలను మరుగుపరచాలన్న ప్రభుత్వం సంకల్పంలేదని ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ అన్నారు.

వాటితో ప్రమేయం ఉంటే వారు ఎంత పెద్ద హోదాగల వారయినా వారిని వెనుకవేసుకురావడం ప్రభుత్వ లక్ష్యం కాదన్నారు.

గూడదారిశాఖ నివేదిక, ఇతర పత్రాలు, ప్రతిపక్ష నాయకునికి, ప్రతిపక్షాల నాయకులకు చూపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని శ్రీ బహుగుణ చెప్పారు.

పత్రాల పరిశీలించి అందరి అంశాలు వ్రాసుకోవడానికి కూడా వీలు ఉంటుంది. అయితే నివేదికను ఇతర పత్రాలను రహస్యమైన విగా పరిగణించడం జరుగుతుంది.

అసాధారణ పరిస్థితులలో దీనిని అంగీకరిస్తున్నామని ఇది సాంప్రదాయం కాదని శ్రీ బహుగుణ అన్నారు

ముఖ్యమంత్రి చెప్పిన దానికి శ్రీ సింగ్ హర్షం వెలిబుచ్చారు

బహుగుణ ప్రభుత్వం రాజీనామా [illegible] సమితి తీర్మానం

వారణాసి,డిసెంబరు 27 ఉత్తరప్రదేశ్‌లో బహుగుణ మంత్రివర్గం రాజీనామా చేయాలన్న కోర్కెతో సహా 15 కోర్కెలను ప్రకటిస్తూ తూర్పు ఉత్తరప్రదేశ్ పోరాటసమితి నిన్నరాత్రి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. సమితి రెండురోజుల సమావేశం నిన్న సారనాథ్‌లో ముగిసింది

ఉత్తరప్రదేశ్‌లో యువకులు, విద్యార్థులు కలిసి శ్రీ జయప్రకాశ్ నాయకత్వాన ఉద్యమం నడపాలన్న విజ్ఞప్తిగూడా యీ కోర్కెలలో గలదు.

రేవు కార్మికుల సమ్మె: జనవరి 16 నుంచి

(ఆంధ్రపత్రిక విలేకరి)

విశాఖపట్నం, డిశంబరు 27 : దేశంలోని రేవు కార్మికులంతా వచ్చే జనవరి 16 నుంచి సమ్మె చేయడానికి నిర్ణయించినట్లు "పోర్టు, డాక్, మరియు హార్బర్ ఫ్రంట్ ఫెడరేషన్" (ప్రధానకార్యదర్శి శ్రీ ఎమ్. వి. భద్రం విశాఖపట్నంలో ప్రకటించారు. ఈసారికు దేశంలోని అన్ని రేవుఅధికారులకూ సమ్మె నోటీసులు అందచేయబడ్డాయని ఆయన తెలియచేశారు.

శ్రీ భద్రం ఇంకా ఇలా అన్నారు : "కేంద్ర వేతనసంఘం' వారు రేవు కార్మికులకు నిన్నయించిన వేతనాల 5 సంవత్సరాలగడువు ఈ డిశంబరు 31 లో ముగుస్తుంది. పోర్టు మరియూ డాక్‌వర్కర్ల కాంట్రాక్టు పెంచివలసిన అవశ్యకతగురించి దానిదారికు ఒక దైర్ఘ్యాత్మిక వేతన నిర్ధారక సంఘాన్ని నియమించవలసిందిగానూ యీ ఫెడరేషన్ కోరుతూనేవుంది. ఈ విషయం 7, 8 నెలలు గడిచాక కార్మిక మంత్రివర్గం దేశంలోని 3 ఫెడరేషన్ల ప్రతినిధులతోటి ఒక సమావేశాన్ని 1974 జనవరి 31 న ఏర్పరచింది. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంఘాన్ని ఏర్పరచడానికి నిర్ణయించబడింది కాని ఈ నిర్ణయాలు అమలుచేయడానికి ఎంతకాలం అయినా చర్చలు తీసుకోవడం ఎక్కువగలేదు.

ఈలోగా కార్మిక మంత్రివర్గాన్ని త్రిపాక్షిగ పిలవాలని వ్యవహారాలమంత్రివర్గం వారు వేరే ఒక కమిటీని నియమించారు దాంట్లో ఒక హైకోర్టు న్యాయమూర్తి ఛైర్మన్‌గానూ, ఒక ప్రభుత్వ ప్రతినిధి, ఒక ఆర్థిక శాస్త్రవేత్త సభ్యులుగా ఈ కమిటీలో వేశారు ఈ విధమయిన కమిటీని వేయడం కార్మిక అశయానికి విరుద్ధం అని, కార్మిక వ్యతిరేక చర్య అని మేం భావిస్తున్నాం ఈ కారణంగా ఈ కమిటీని వ్యతిరేకించాలని, దాంతో సహకరించకూడదని నిర్ణయించాము ఈ కారణాలవల్ల కార్మికుల కోర్కెల సాధనకి వచ్చే జనవరి 16 నుంచి సమ్మెచెయడానికి నిర్ణయించబడింది" అని శ్రీ భద్రం అన్నారు

తమ కోర్కెలను వివరిస్తూ శ్రీ భద్రం ఇలా అన్నారు 1 వెంటనే ద్వైపాక్షిక వేతన నిర్ణయం ఎంప్నాన్ ఏర్పాటుచేయాలి 2 తాత్కాలిక ఆధారంగా 1175 నుంచి రూ.100 వరకు పెంచాలని 3 ఈ ద్వైపాక్షిక వేతన నిర్ణయం ఎంపం పరిధిలోకి అన్ని తరగతుల రేవు కార్మికులూ అంతరాలాలి

రాజీనామా వార్తలు : ఎల్.ఎన్. మిశ్రా ఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 27 : రైల్వే మంత్రి పదవికి తాము రాజీనామా చేసినట్లు నిన్న పత్రికలలో ప్రచురితమైన వార్తలను శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు గట్టిగా ఖండించారు. ఈ వార్తలు దురుద్దేశ్యభరితమైనవని, నిరాధారమైనవని ఆయన అన్నారు

నేటి ఉదయం ఆయన సూచనాలుగా కేంద్ర మంత్రి సమావేశానికి హాజరైనారు.

రాష్ట్రంలో 2 పెద్ద ధర్మల్ కేంద్రాలు

హైదరాబాదు, డిశంబరు 27 : ఆంధ్రప్రదేశ్‌లో రామగుండం ప్రాంతంలో ఒకటి, భద్రాచలం సమీపంలో ఒకటి మొత్తం రెండు పెద్ద ధర్మల్ కేంద్రాలను ఏర్పాటుచేయాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించనున్నది. ఈ రెండు ప్రాంతాలలోను లోగ్రేడు బొగ్గు విస్తృతంగా వున్నాయి.

దేశంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి సంబంధించి బ్యాండ్ సమావేశంలో పెద్ద ధర్మల్ కేంద్రాలను లోగ్రేడు బొగ్గు లభ్యతయున్న ప్రాంతాలలో నిర్మించాలని కేంద్రం ఉద్దేశిస్తున్నది.

ఈ సందర్భంలోనే విద్యుత్ బోర్డు అధ్యక్షులు శ్రీ ఎన్ తాతారావు తగు వివరాలతో రెడు న్యూఢిల్లీ వెళ్లడానికి ముందు ఏతేదీలలో మూడ్రోజులు, ఆంధ్రప్రదేశ్‌లో ఉద్దేశిస్తున్న ధర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఒక్కొక్కటి ప్రాథమిక దశలో 1050 మె. దగ్గ్యా. ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవన్నారు.

ఈ సందర్భంలోనే శ్రీ తాతారావు జెటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారిని కలుసుకున్నారు.

జిల్లాలవారీ అవసరాలు 1983—84 నాటికి 13860 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన అవసరమవుతుంది. అయితే ప్రణాళికాకాలానికి ఉత్పాదనశక్తి 8575 మెగావాట్లు మాత్రమే ఆరవ ప్రణాళికా కాలంలో — 5285 మెగావాట్ల విద్యుదుత్పాదనకు ఏర్పాటులు జరిగాయి.

ధర్మల్ విద్యుదుత్పాదన కేంద్రాలు పనిచేయడానికి తగిన బొగ్గు నిలువలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని శ్రీ తాతారావు అన్నారు. రామగుండం, భద్రాచలం ప్రాంతంలో ఈ నిల్వలు ముఖ్యంగా ఉన్నాయి

400వ వి లైనుల ద్వారా ఉత్పాదన చేసిన విద్యుత్‌ను రోడ్ సెంటర్లకు తీసుకుపోవడ్డు ఈ స్టేషనులకు ఎత్తిపు ప్రాంతంతో సంబంధం ఏర్పరచవచ్చు

తగిన నిధులు సమకూరిస్తే మూడున్నర సంవత్సరాలలో రెండుచోట్లనుండటియూనిట్ పని చేయడం ప్రారంభించవచ్చున్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

బీహార్‌లో ఏర్పడే ప్రభుత్వానికి మార్గదర్శకత్వం: జయప్రకాశ్ సంసిద్ధత

వారణాసి, డిసెంబర్ 27 : బీహార్‌లో ప్రజా కార్యాచరణ సంఘం అధ్యక్షులనిర్వాటు చేసే ప్రభుత్వానికి తాము మార్గదర్శకత్వం వహించగలమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు తెలిపారు.

ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రశ్నలకు జవాబిస్తూ, ప్రభుత్వ సభ్యుడుగా గాని, శాసన

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. మార్గశిర శు. పంచమి :
1974 వ సం. డిసెంబరు 28 శనివారం
ని : శు. నక్షత్రం : సా. 12.01 వ్యాగశిం : రా. 10 03, వర్జ్యం : తె. 5.42 మొదలు—
1974 వ సం. డిసెంబరు 29 ఆదివారం
ఉది : శు. పూర్ణిమ : ఉ 9 21 బ. పాడ్యమి : తె. 6.19, ఆర్ద్ర : రా. 7.55, శేషవర్జ్యం : ప. 7.11 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము లన మనంబునకగు దా
రొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథము కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మార్గశిర శు. చతుర్దశి :
శనివారం

ఎగుమతుల రెట్టింపు

—:o:—

కొంతకాలంగా భారతదేశం ఎగుమతులు బాగా పెరుగుతున్నాయని ఇంతవరకు వెలువడిన సమాచారం తెలుపుతోంది. 1972—73 సంవత్సరంలో మొదటి 11 నెలలకి సుమారు 1703 కోట్ల రూపాయల సరుకు ఎగుమతి అయింది అంతకి ముందు సంవత్సరంలో 1409 కోట్ల రూపాయల సరుకు మాత్రమే ఎగుమతి అయింది కనుక పెరుగుదల ఇంచుమించు 21 శాతం అని తెలుసుకోవచ్చు. వెనుకబడిన దేశాలన్నిటివలెనే భారతదేశం కూడా పెట్టుబడి శక్తి తగినంత లేక విదేశ సహాయం మీద కొంతా, ఎగుమతులమీద కొంతా, ఆధారపడుతూవచ్చింది. ఒక దశాబ్దం పాటు ఎగుమతి వ్యాపారాన్ని అధికం చెయ్యటానికి ప్రభుత్వంవారు ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఈ ప్రయత్నాలు ఎంత వరకు ఫలాన్ని ఇచ్చినా మొత్తం మీద ఎగుమతులు ఎక్కువ అవుతున్నాయి. భారతదేశం కొన్నిరకాల తయారీలని కూడా ఎగుమతి చేస్తున్నప్పటికీ ముడిసరుకులనే అభివృద్ధి చెందిన దేశాలకి అధికంగా అమ్ముతోందని లంగీకరించాలి. పారిశ్రామికంగా బాగా ముందంజ వేసిన దేశాలలో కొన్నిరకాల పారిశ్రామికోత్పత్తులు గిట్టవని అటువంటి వాటిని భారతదేశం వంటి దేశాల నుంచి తెప్పించు కొనటం ఉంది. ఏది ఏమయినప్పటికీ విదేశమారకంకోసం తక్కిన అభివృద్ధి చెందుతున్న దేశాలవలెనే భారత దేశం కూడా అధిక శ్రమకి లోనవటానికి సిద్ధపడింది. ప్రస్తుతం కొన్ని కొత్త ధోరణులు , కనిపిస్తున్నాయంటే అతిశయోక్తికాకపోవచ్చు. పెట్రోలు లేక చమురు ధరలని అరబ్బుదేశాలు ఒక్క సారిగా పెంచెయ్యటంతో తక్కిన ముడిసరుకులని కూడా ఎందుకు ఎక్కువ ధరలకి అమ్మరాదన్న ప్రశ్న ఎన్నోదేశాలవారికి కలిగింది. బొగ్గు, ధాతువుల మొదలయిన వాటి గిరాకీ బాగా పెరిగిపోతోంది. ఈ ధోరణి భారత దేశానికి కూడా మంచి అవకాశాన్ని కల్పిస్తోంది న్యూఢిల్లీలో గురువారం నాడు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ చటోపాధ్యాయ అన్నట్లు త్వరలో ఎగుమతులు రెండు రెట్లు కావచ్చు. ఎప్పటికప్పుడు మారిపోతున్న ప్రపంచంలో స్థిరమయిన విధానాన్ని తయారు చెయ్యటం కష్టం కాని ప్రభుత్వం పరిపాలనలోని లోపాల వలన భారత దేశం ఎగుమతులు కుంటుపడకుండా చూసుకొనాలి అంతేగాక, దేశంలో ఉత్పత్తి అనేది ఉంటేనే ఎగుమతి వీలవుతుందని అధికారంలో ఉన్నవారు గ్రహించాలి.

పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పుల తీరు

(ఆంధ్రపత్రిక విశేషం)

విశాఖపట్నం, డిశంబరు 27 : ప్రాంతీయ పంచాయితీరాజ సమ్మేళనాలు పూర్తి అయి ప్రజాభిప్రాయం స్పష్టం అయింది కనుక ఈ అభిప్రాయాలకి అనుగుణంగా పంచాయితీరాజ్ కొత్త చట్టాన్ని రాయడం ఎడ్వొకేట్ జనరల్ సమావేశంలో ప్రతిపాదించనున్నామని భీమునిపట్నం పంచాయితీ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ, పంచాయితీరాజ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ చెప్పడించారు.

రాబోవు కొత్త చట్టంలో చేయబోవు సవరణ ప్రకారం ఇప్పటి గ్రామ పంచాయితీ, సమితి, జిల్లా పరిషత్‌లు అధ్యక్షులు ఒకేసారి ఎన్నుకోబడతారని కూడా మంత్రి చెప్పారు. రాబోవు ఎన్నికల కొత్తమార్పులు గురించి ఇలా అన్నారు: "పంచాయితీ రాజ్‌లో తలపెట్టే కొన్ని కార్యక్రమాలకి ఆర్థిక సహాయం చేయడానికి "పంచాయితీరాజ్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్" ఒక దాన్నిస్థాపించే ఆలోచన వుంది. దీనికి సుమారు రూ. 10 కోట్లు పెట్టుబడిపెట్టడానికి ఆలోచన జరుగుతోంది"అన్నారు. "పంచాయితీరాజ్ ఉద్యోగులందరినీ ఒక ప్రత్యేక "కేడర్"గా ఏర్పాటు చేసే అవకాశం కూడా వుంది. దీనివలన ఉద్యోగులు పంచాయితీ సమితులకి, రెవెన్యూ సమితులకి, అవసరమైనప్పుడు అందుబాటులో వుండే పరిస్థితి తప్పుతుంది. దీని గురించి కూడా వెంటనే ఒక నిర్ణయం తీసుకుంటాం."

పంచాయితీరాజ సంస్థలకి ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంట్లు నానా బకాయిలుగా వున్నాయి. రానలసిన ఈ మొత్తాలు అన్ని ఈ ఏడవరి నెలాఖరులోగా వూర్తిగా వెళ్లించి వేయడానికి ఏర్పాటు చేస్తున్నాము. నీటిపారుదల పనులు అన్ని గ్రామపంచాయితీలకి అప్పచెప్పబడుతాయి. ఇప్పుడు 25 ఎకరాల ఆయకట్టు గ్రామ పంచాయితీల అధ్వర్యంలో వున్నాయి. ఇకపైన 100 ఎకరాల ఆయకట్టు కూడా గ్రామపంచాయితీలపరం చేయబడతాయి. గ్రామపంచాయితీలు అర్థికంగా స్వయం సమృద్ధి అవడానికి కొన్ని పథకాలు ఆలోచనలో వున్నాయి. అవి మరి కొద్ది రోజులలో అమలు పరుస్తాం. గ్రామ పంచాయితీలు స్వయం సమృద్ధిగానూ, స్వయం పోషకంగానూ తయారుచేసే దానికి "గ్రామరిపబ్లిక్"లా తయారిందించడం ప్రభుత్వం లక్ష్యం.

వచ్చే ఆదివారం 20 తారీఖులోగా భీమునిపట్నంలో విశాఖ—శ్రీకాకుళం జిల్లాల ఇన్‌చార్జి మహాసభ జరుగబడుతుందని దీనికి ముఖ్యమంత్రిని అధ్యక్షత వహించవలసిందిగా ప్రార్థిస్తాం అని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు. సమావేశంలో ప్రముఖులు కొమ్మూరి అప్పలనాయుడు (ఎమ్. ఎల్. ఏ.), సాగి సూర్యనారాయణ రాజు (ఎమ్. ఎల్. ఏ.), సాగి సత్యనారాయణరాజు (సమితి అధ్యక్షులు), కొమ్మూరి అప్పస్వామి (భోగాపురం సమితి అధ్యక్షుడు), పి. వి. కృష్ణమూర్తిరాజు (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) మొదలగువారు పాల్గొన్నారు.

ధనం - పదవి - ప్రతిభ

"ధనం, పదవులు హఠాత్తుగా (ఎడ్డెంటెల్‌గా) వస్తాయి. భగవంతుడికి లభ్యం అవడానికి, మన తెలివి తేటలకు ఏమీ సంబంధం లేదు"అని పంచాయితీరాజ శాఖామాత్యులు శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ భీమునిపట్నం పంచాయితీసమితిలో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు. శ్రీ లక్ష్మణదాస్ ఇంకా యిలా అన్నారు."ఇలా మనకి హఠాత్తుగా వచ్చిన ధనంకాని, పదవికాని లోటిప్రజలకు మంచి చేయడానికి సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే ఆ ధనానికికాని, పదవికి రాని ఎనువు వుంటుంది ధనంకాని, పదవికాని మన తెలివి తేటలవల్లే సిద్ధించాయి అనుకుంటే అది పట్టి భ్రమే అంటూను"అన్నారు శ్రీ లక్ష్మణదాస్

భూసంస్కరణల అధికారులు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ ఎల్. నరసింహం (గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, ఖమ్మం), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) కొత్తగూడెం —శ్రీ ఎం. శేషగిరి (గిరిజనసహకార సంస్థ డివిజనల్ మేనేజర్), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) భద్రాచలం —శ్రీ ఎ. వీరరాఘవస్వామి (జిల్లా గిరిజన సంక్షేమాధికారి.)

ఆదిలాబాద్ జిల్లా

జిల్లా భూసంస్కరణల అధికారి, కలెక్టర్ ఎక్స్‌అఫీషియో పి. ఏ —శ్రీ పి. రాధాకృష్ణ నాయుడు (ఆర్. డి. ఒ. ఆదిలాబాద్), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) ఆదిలాబాద్ —శ్రీ సి. సుదర్శన్‌రావు (ఆర్.డి.ఒ. జగిత్యాల), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు), నిర్మల్ —శ్రీ టి. కృష్ణ, అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) ఆసిఫాబాద్ —శ్రీ ఎం. శ్రీరామమూర్తి (ఆర్. డి. ఒ. ఆసిఫాబాద్)

వరంగల్ జిల్లా

జిల్లా భూసంస్కరణల అధికారి కలెక్టర్ ఎక్స్‌అఫీషియో పి. ఏ —శ్రీ అనంతసింగ్ (మత్స్యశాఖాధికారి పి. ఏ హైదరాబాద్), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) వరంగల్ —శ్రీ సి. దుర్గారెడ్డి (జిల్లా పరిషత్ అధికారి వరంగల్), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) మహబూబాబాద్ —శ్రీ ఎ. ఎ. ఎస్. శర్మ(గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్)

నల్గొండ జిల్లా

జిల్లా భూసంస్కరణల అధికారి, కలెక్టర్ ఎక్స్‌అఫీషియో పి. ఏ —శ్రీ డి. ఎ. అప్పారావు (ఆర్. డి. ఒ. భువనగిరి), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు)నల్గొండ —శ్రీ ఎం. నాగలింగారెడ్డి (ఆర్. డి. ఒ.నిజామాబాద్), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు), మిర్యాలగూడా —శ్రీ టి. ఏ. నారాయణ (ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ హుజూర్‌నగర్), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) భువనగిరి — శ్రీ మహ్మద్‌ముస్తీరుద్దీన్ (ఆటవి సెటిల్మెంట్ అధికారి, హైదరాబాద్).

నెల్లూరు జిల్లా

(1) జిల్లా భూసంస్కరణల అధికారి, కలెక్టర్ ఎక్స్‌అఫీషియో పి. ఏ.—శ్రీ ఎం.సి. కృష్ణమూర్తి (సెటిల్మెంట్ అధికారి), అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి, (భూసంస్కరణలు) నెల్లూరు —శ్రీ జె. పాలకొండారాయుడు (ఎక్సయిజు సూపరింటెండెంట్—నెల్లూరు) (3) అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు), కావలి (శ్రీ షేక్ మగ్బుల్ హుస్సేన్—(జిల్లా పరిషత్‌రాల అధికారి), (4) అదనపు రెవిన్యూ అధికారి (భూసంస్కరణలు) గూడూరు —శ్రీమతి పి. సి. సుమిత్రా(ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ గూడూరు.)

కర్నూలు జిల్లా

జిల్లా భూసంస్కరణల అధికారి, కలెక్టర్ ఎక్స్‌అఫీషియో పి. ఏ.— శ్రీ ఆర్ రామచంద్ర (రెవిన్యూ డివిజనల్ అధికారి నంద్యాల) (2) అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు), కర్నూలు —శ్రీ కె. నరసింగరావు (జిల్లా పరిషత్ అధికారి కర్నూలు), (3) అదనపు రెవిన్యూ అధికారి (భూసంస్కరణలు), ఆదోని —శ్రీ టి. ఎస్. భాజాహుస్సేన్ (శిక్షణ లంప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ పి.ఏ.) (4) అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) నంద్యాల —శ్రీ డి. వెంకటరావు.

మణిపూర్‌లో 8మంది కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం

ఇంఫాల్, డిసెంబరు 27 : మణిపూర్‌లో కాంగ్రెసు నాయకత్వాన ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వంలో చిన్న మరి ఎనిమిది మంది మంత్రులు ప్రమాణం స్వీకరించారు రీతిలో మంత్రి వర్గ సభ్యుల సంఖ్య 19 ? పెరిగింది. కొత్త మంత్రులచేత రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎల్.సి. సింగ్ ప్రమాణాలు చేయించారు.

దాళ్వా పైరుకు తగినంత ఎరువులసప్లయి: మంత్రి హామీ

తెనాలి, డిసెంబరు 27 : ఈ సంవత్సరం దాళ్వా సంటకు సరిపడు బస్తాలా సరఫరా చేస్తామని, 1975 జనవరి లోపు మరి కొంతమేర సప్లయి చేయగలమని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ టి. పట్టాభిరామారావు తెలిపారు. స్వయం పోషకత కోసం ఎరువుల పంపిణీ పథకం ప్రారంభించడం ప్రభుత్వం లక్ష్యమన్నారు.

వచ్చే ఆదివారం 20 తారీఖులోగా భీమునిపట్నంలో విశాఖ—శ్రీకాకుళం జిల్లాల ఇన్‌చార్జి మహాసభ జరుగబడుతుందని దీనికి ముఖ్యమంత్రిని అధ్యక్షత వహించవలసిందిగా ప్రార్థిస్తానని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు. సమావేశంలో ప్రముఖులు కొమ్మూరి అప్పలనాయుడు (ఎమ్. ఎల్. ఏ.), సాగి సూర్యనారాయణ రాజు (ఎమ్. ఎల్. ఏ.), సాగి సత్యనారాయణరాజు (సమితి అధ్యక్షులు), కొమ్మూరి అప్పస్వామి (భోగాపురం సమితి అధ్యక్షుడు), పి. వి. కృష్ణమూర్తిరాజు (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) మొదలగువారు పాల్గొన్నారు.

ఈ సంవత్సరం రాష్ట్రంలో అదనంగా పది లక్షల ఎకరాలు దాళ్వా సాగుకు ప్రభుత్వం తీసుకురావాలనుకుంటోందని శ్రీ చొక్కారావు అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీర మాచనేని వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. జనవరి మొదటి తేదీ నుండి ప్రభుత్వం భూసంస్కరణలను గట్టిగా అమలు జరుపుతుంది. మిగులు భూమిని భూములు లేని వీదంకు పంచియిస్తారని శ్రీ వెంకట నారాయణ చెప్పారు.

శ్రీ కె. తోయ్యా స్వాగతం చెప్పారు.

కాలువలను ఆదునికంగా రూపొందించవలసిన ఆవశ్యకతను ఎ. సి. సి కార్యదర్శి కానన మండలి సభ్యుడ శ్రీ ప్రగడ కోటయ్య వివరించారు. కాలువ చివరి భూములను ఇరిగేషన్ వారు గల మెట్టగా మార్చాలన్నారు.

ప్రభుత్వంపై అదుపుకు రాజకీయదళం: జయప్రకాశ్ ప్రకటన

వారణాసి, డిశంబరు 27 : ప్రభుత్వంపై అదుపు చేయటానికి ప్రజలు ఒక రాజకీయ దళాన్ని ఏర్పాటు చేసుకోవాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చిన్న అన్నారు.

మొఘల్‌సరాయ్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ జయప్రకాశ్ ప్రసంగిస్తూ దేశంలో సాంఘిక సంస్కరణలను సాధించటానికే తాము ఈ ఉద్యమాన్ని ప్రారంభించామని ఈ ఉద్యమం విజయవంతమైతే ప్రజల సమస్యలన్నీ తీరగలవనీ వివరించారు.

రైల్వే ఉద్యోగులు తమ ఉద్యమంలో చేరాలని శ్రీ జయప్రకాశ్ అహ్వానించారు. ఇంతవరకు రాజకీయ నాయకులకు, ప్రభుత్వాధికారులకు లంచాలు యిస్తూ తమ అవసరాలు గడుపుకొంటున్న పారిశ్రామిక వేత్తలు యికపై నిజాయితీగా వ్యవహరించాలని గూడా సర్వోదయ నాయకుడు కోరారు.

ఎన్నికల వలనగాని, ప్రభుత్వం మారినంత మాత్రానగాని ప్రజల సమస్యలు తీరవని, 2.6 శాతం వోట్లు గెల్చుకున్న కాంగ్రెసు దేశాన్ని పరిపాలించటం దురదృష్టమని ఆయన అన్నారు. ప్రజలు ఇకపై తమ సమస్యల పరిష్కారానికి స్వయంగా ఉద్యమాలు నడపాలని ఆయన అన్నారు.

కాంగ్రెసుపార్టీ చీలిపోయిన తరువాత పరిస్థితి మరింత అధ్వాన్నమైనదని శ్రీ జయప్రకాశ్ అంటూ కాంగ్రెసు చీలిక ఆనందరం దేశంలో పేదరికం అనేకరెట్లు పెరిగిందని ధనవంతులు యింకా ధనవంతులయ్యారనీ శ్రీమతిగాంధి నిరాదానికి పూర్తిగా వ్యతిరేకంగా ఆందోళనజరిగిందని ఆయన వివరించారు.

—:o:—

రష్యా నుంచి 22 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ దిగుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 27 : వచ్చే జనవరి నుంచి మే నెలవరకు 22 వేల టన్నుల న్యూస్‌ప్రింటును దిగుమతి చేసుకోడానికి భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నది.

1974 లో పున్న ధరకే మనకు సరఫరా చేయడానికి రష్యా అంగీకరించింది 1974లో న్యూస్‌ప్రింటు టన్ను రు. 3642 పున్నది. కెనడా ప్రాంతం జనవరి నుంచి ధరపెంచింది. ఈ యేడాదిలో రష్యా నుంచి మన దేశానికి దిగుమతి 150 వేల టన్నుల న్యూస్‌ప్రింట వెగుమతి అయింది.

—:o:—

కాకినాడ అధికారిచే భారీగా బియ్యం,నూకలు ఒక లారీ స్వాధీనం

కాకినాడ, డిసెంబరు27 : అసిస్టెంట్ గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్ శ్రీ బి. పి. వి. నాగభూషణరావు నవంబర్ 15 నుంచి ఈనెల 14 వరకు రొంగచాటు రవాణా నిరోధవర్యలు సాగించి, అయిదు నాన్—లీడింగ్ బియ్యం పిట్టలకు వివిధ నిబంధనల ఉల్లంఘనలకు గాను నీల్చుచేసి, 512.33 క్వింటాల్స్ బియ్యం, 115.97 క్వింటాల్ దాన్యం, 98.95 క్వింటాల్స్ నూకలును, ఎ. పి. టి. 6332 నెంబరుగల లారీని (మొత్తం విలువ రెండులక్షలరూపాయలు) స్వాధీనపరుచుకున్నారు.

ఇందులో 318 క్వింటాల్స్ బియ్యం, 98.95 క్వింటాల్స్ నూకలును, ఎ. పి. టి. 6332 నెంబరు లారీ (మొత్తం విలువ 150 వేలు)ని డిసెంబర్ 13వ తేదీరాత్రి పరిపిన దాడిలో ఆయన స్వాధీనపరచుకున్నారు. (స్వ.వి)

సంక్షిప్త వార్తలు

ఖమ్మం

పాలేపుల యువజనసంఘంవారిచే శ్రీషేక్ మదార్ సాహెబ్, లిత్తిపాటి పాపారావుల అధ్యక్షతలో జరిగాయి.కార్యనిర్వాహక వర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్షుడు ఎం.ఎ. రహ్మాన్,ఉపాధ్యక్షుడు వి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ యం.డి. హనీఫ్, సహాయ కార్యదర్శి శ్రీ కందిబొండ లింగరాములు, కోశాధికారి శ్రీ మిడారపు ఉన్నాళం, ఆర్గనైజరు : శ్రీ సి. హెచ్. రామారావు, కోఆర్గనైజరుయం.డి. మస్తాన్, మరి 22 మంది సభ్యులు.

పోలవరం

పోలవరంలో ఇటీవల విశ్వహిందూపరిషత్ శాఖ ఏర్పాటు చేయబడింది. శ్రీ చాట్రాతి శేషగిరిరావు పరిషత్ కార్యక్రమాలను వివరించారు. తిరువూరు తాలూకా పరిషత్ కార్యదర్శి శ్రీ దెందుకూరి దుర్గాప్రసాద్ విశ్వహిందూ పరిషత్ ఆశయాలను తిరుపతి సభల లక్ష్యాన్ని వివరించారు. స్థానికకార్యకర్తగా శ్రీ యర్రా శేషగిరిరావు నియమితులైనారు.

నందమూరి అధ్యక్షతన అక్కినేనికి సన్మానం

ఆంధ్రుల అగ్ర నటుడు అక్కినేని నాగేశ్వరరావు సంపూర్ణ ఆరోగ్యవంతుడుగా అమెరికా నుండి స్వదేశానికి తిరిగివచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయనను ఘనంగా సన్మానించడానికి పదముగురు నిర్మాతలు నిశ్చయించారు. ఆ పదముగురు పద్మశ్రీ పిక్చర్స్, అన్నపూర్ణా పిక్చర్స్, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, చిత్రకల్పన, సురేష్‌మూవీస్, భవానీ మాధవి సంబైన్స్, వీనస్ కంబైన్స్, రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్, అనంతలక్ష్మి పిక్చర్స్, మధు పిక్చర్స్, అంజలీ పిక్చర్స్, చక్రవర్తిచిత్ర, జగపతి ఆర్ట్ పిక్చర్స్.

జనవరి అయిదున జరిగే ఈ సన్మాన సభకు నందమూరి అధ్యక్షత వహించుతారు. అది ఎంతో ముదావహం. ఈ సభకు చాలా ప్రాధాన్యత ఉన్నది. అక్కినేని భవిష్యత్కార్యక్రమం గూర్చి కలవరించేవాళ్లకు మంచి సన్మాను అభినందిస్తుంది.

మేము ఈ క్రింది ప్రదేశములలో
మరొక రెండు బ్రాంచీలు నేడే
ప్రారంభించుచున్నామని ప్రకటించి మిక్కిలి సంతసించుచున్నాము

1. ఎం. సి. రోడ్, చెంగన్నూరు
లలిప్పె జిల్లా, కేరళ.
రెవరెండ్ ఎ. ఎం. పైలీ, ఎం. ఏ., ప్రిన్సిపాల్, క్రిస్టియన్ కాలేజి, చెంగన్నూరు ప్రారంభించెదరు.
శ్రీ పి. సి. వర్గీస్, పంచాయితీ ప్రెసిడెంటు, చెంగన్నూరు అధ్యక్షత వహించెదరు.

2. పెద్దపల్లి కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్
శ్రీ పి. సీతారామిరెడ్డిరావు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, పెద్దపల్లి తాలూకా ప్రారంభించెదరు.

అన్ని రకములైన బ్యాంకింగు సేవలకు పైన తెలిపిన మా బ్రాంచీలలో దేనికైనా వ్రాయండి.

ఇండియన్ బ్యాంక్
(భారతప్రభుత్వముచే పూర్తి యాజమాన్యము పొందినది)
హెడ్ ఆఫీసు: 17, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-600001
కేరళలోని 36 బ్రాంచీలు, ఆంధ్రప్రదేశ్‌లోని 80 బ్రాంచీలు, కర్నాటకలోని 25 బ్రాంచీలు, తమిళనాడులోని (మద్రాసునగరంలో గల 53లో చేరి) 266 బ్రాంచీలు మరియు పాండిచ్చేరి యూనియన్ టెరిటరీలోని 6 బ్రాంచీలతో సహా ఇండియా అంతటా తమకు గల 497 బ్రాంచీల ద్వారా
మీ సంక్షేమమును కోరే బ్యాంకు

బలహీన వర్గాల గృహ నిర్మాణానికి అప్పులు

(స్వకీయ విశేషం)

గుంటూరు, డిశంబరు 27 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం ఇక్కడ మాట్లాడుతూ బలహీనవర్గాలకి కేంద్ర ప్రభుత్వం ద్వారా 20 సంవత్సరాలలో తీర్చుకొనే విధంగా 4—5 వేల రూపాయలు ఒక్కొక్కరికి రుణం యిచ్చి గృహవసతి కల్పించటకు పథకాన్ని తయారు చేస్తున్నామని నేడిక్కడ ప్రకటించారు.

పట్టణంలోని బొంగరాల బీడు ప్రాంతంలో 320 మందికి 16.03 ఎకరాల విస్తీర్ణంతో నివేశన స్థలాలను పంచిపెట్టారు. రాబోయేటకు 192 మందికి రు. 1 లక్ష 13 వేల 195లు అప్పులను పంచిపెట్టారు. స్వయం ఉపాధి కింద రు. 1 లక్ష 58 వేల 500లు మేరకు 30 మందికి బంజారు ఉత్పత్తులు యిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గృహవసతి పథకం గురించి వివరిస్తూ బలహీనవర్గాలు సహకార సంఘముల ద్వారా తమ ఇష్టం వచ్చిన రీతిలో ఇళ్లు కట్టుకొనవచ్చునని ప్రభుత్వ కంట్రాక్టర్లను నెమ్మదిగా పెట్టవలేదని అన్నారు. భూసంస్కరణల అమలు విషయం ప్రస్తావించి కాం ప్రవాహానికి ఎవరు అడ్డువచ్చినా జంకమని స్పష్టం చేశారు.

